BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 25 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
MUTHYALA MANOHAR & Others ...Opponents

NOTICE

To,
O-1. MUTHYALA MANOHAR, S/o. MALLAIAH, H.No. 3-1-212, Market Road, Metpally, Dist: Jagtial.
O-4. ENDRALA RAJENDER, S/o. NARSAIAH, H.No. 4-1-27/1, Vani Nagar, Dist: Jagtial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 15 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
KONDRA RAMA & Others ...Opponents

NOTICE

To,
O-2. KONDRA SADAIAH, S/o. LINGAIAH, H.No. 1-9-241, Ram Nagar, Metpally, Dist: Jagtial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 39 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
DURISHETTY SHEKAR & Others ...Opponents

NOTICE

To,
O-1. DURISHETTY SHEKAR, S/o. RAMULU, H.No. 1-4-167, Chaitanya Nagar, Metpally, Dist: Jagtial.
O-3. ELLANDULA SRAVAN KUMAR, S/o. SRINIVAS, H.No. 1-1-83, Chavidi, Metpally, Dist: Jagtial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

నమస్తే తెలంగాణ CLASSIFIED

SURNAME CHANGE

★**I ANNAM RAJI REDDY S/o. MALLA REDDY,** R/o. Nustulapur, My Surname wrongly Recorded in My Passport (No. E8994290) as **ENNAM Instead of ANNAM**
NTK-00000

CHANGE OF NAME

★**Hemlaxmi N. Kura, W/o. Koora Narsaiah,** H.No. 10-1-50, New Urban colony, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist. my Name was changed as **Koora Devamma W/o. Koora Narsaiah.**
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 18: జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ (బాలికలకు) పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ అశోక్, జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మీరామ్ నాయక్, పేట అధ్యక్షుడు విశ్వప్రసాద్, కార్యదర్శి అశోక్, పీడీలు కృష్ణప్రసాద్, అంజయ్య, పుష్పలత, వెంకటలక్ష్మి, సాగర్, వేణు, భాస్కర్, భూమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బట్టపల్లికి బస్సు నడిపించాలని వినతి

సారంగాపూర్, అక్టోబర్ 18: బట్టపల్లికి బస్సు నడిపించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను శుక్రవారం నాయకులు, గ్రామస్తులు కలిసి విన్నవించారు. గ్రామం నుంచి మండల కేంద్రానికి ఉదయం, సాయంత్రం మాత్రమే బస్సు నడుపుతున్నారని, మిగితా సమయాల్లో రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో మాట్లాడి బట్టపల్లికి బస్సు నడపాలని కోరారు.

ముద్దురామకృష్ణయ్య జయంతి

జగిత్యాల, అక్టోబర్ 18: జిల్లా కేంద్రంలోని వైశ్యాభవన్‌లో ముద్దు రామకృష్ణయ్య జయంతి వేడుకలను ముద్దు రామకృష్ణయ్య విద్యా సేవా సదన్ ప్రధాన కార్యదర్శి సూరజ్ శివశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ది ఆనందం, దేవరశెట్టి జనార్దన్, బాపురెడ్డి, వెంకటరమణ, కనకతార, నాగమణి, ఆనందం, కైలాసం, శ్యాం సుందర్, లక్ష్మీకాంతరావు, బాలకృష్ణపాల్గొన్నారు.

సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్‌ను ఆశ్రయించిన వృద్ధురాలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 18: పెగడపల్లి మండలం లింగాపురం గ్రామానికి చెందిన గాజుల శంకరవ్వ అనారోగ్యంతో బాధపడుతుండగా, కొడుకు, కోడలు పట్టించుకోవడం లేదని జగిత్యాలలో సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌ను ఆశ్రయించింది. ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్‌కు ఫిర్యాదు చేయగా శంకరవ్వ కొడుకు, కోడలుపై వయోవృద్ధుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజన్స్ ఫోరం సభ్యులు ఉన్నారు.

కోరుట్ల: పట్టణంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల, కార్యకర్తలు

మల్లాపూర్: పేద మహిళకు వంట పాత్రలు ఇస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

- ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల జన్మదిన వేడుకలు

కోరుట్ల, అక్టోబర్ 18: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. స్థానిక ఏరియా దవాఖానలో గర్భిణులు, బాలింతలు, రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీమ్, కౌన్సిలర్లు పేర్ల సత్యం, సజ్జు, నాయకులు బాబా, అస్లాం, మురళి, గంగాధర్, రాజ్‌కుమార్, నగేశ్, సురేందర్, కృష్ణంరాజు, వాసికుర్ రహ్మన్, రాజేశం, నవీన్‌కుమార్‌పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ప్రత్యేకంగా పూల బొకేతో పాటు గ్రీటింగ్ కార్డును పంపించారు.

మల్లాపూర్/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 18: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాఘవపేటలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, మల్లాపూర్ పీహెచ్‌సీలో రోగులకు పండ్ల పంపిణీ, దవాఖాన ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన పేద మహిళకు రూ. 5 వేల విలువైన వంట సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బండి లింగస్వామిగౌడ్, కొమ్ముల జీవన్‌రెడ్డి, పోశంపల్లి రమేశ్, గుండేటి వెంకట్‌రెడ్డి, భైరి రవికుమార్, వెల్మల రాజిరెడ్డి, భైరి రాకేశ్, మ్యాకల సతీశ్, బొక్కల నాగరాజు, డబ్బ రమేశ్, బిక్షపతి, కొంపల్లి రాజు, నల్ల రాజేశ్వర్, ఉయ్యాల లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు. కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఏకీన్‌పూర్‌లో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గట్ల అనంతస్వామి, నాయకులు కొత్త సురేందర్, అరిగంటి సాగర్, గంగాధర్, అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ముత్యాల నరేశ్ ఆధ్వర్యంలో పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. జగ్గసాగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్‌గౌడ్, డాకూరి వెంకట్, అనిల్, రాజేందర్ పెన్నులు, నోట్‌బుక్స్ అందజేశారు. మెట్‌పల్లి పట్టణంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు అబ్దుల్ జావిద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఇక్కడ శివకిరణ్, షారుక్, సాబీర్ తదితరులున్నారు.

కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే

కోరుట్ల, అక్టోబర్ 18: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా కేసీఆర్ వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు.

కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

బాధిత కుటుంబాలకు పరామర్శ

సారంగాపూర్/జగిత్యాల రూరల్, అక్టోబర్ 18: సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన పాంపర్తి నర్సమ్మ, పంపార్తి గంగయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన తోడేటి నారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. రంగపేటకు చెందిన తీరందాస్ రాజిరెడ్డి, నాగునూర్‌కు చెందిన ఎవుసం రాజయ్య మృతి చెందగా, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, వైస్ చైర్మన్ బాపిరాజు, నాయకులు తోడేటి శేఖర్ గౌడ్, ఆనంద్, వెంకటేశ్, లక్ష్మణ్, ప్రభాకర్, రాజేశం, రాజేందర్, శేఖర్, తిరుపతి, నాంపెల్లి, లవన్, కిషన్, రమేశ్, మహేశ్, గంగులు తదితరులున్నారు. అలాగే, జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం మాజీ ఎంపీటీసీ చిన్నవేని సురేశ్ తండ్రి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.

యువతకు ఉపాధి కల్పిస్తా

వాకర్స్‌తో మాట్లాడుతున్న అల్ఫోర్స్ అభినేత నరేందర్‌రెడ్డి

జగిత్యాల, అక్టోబర్ 18: పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనకు అవకాశం ఇస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జగిత్యాలలో పర్యటించారు. మినీ స్టేడియం, రామాలయం గ్రౌండ్, మున్సిపల్ పార్క్, ఎస్‌కేఎన్‌ఆర్ మైదానంలో వాకర్స్‌తో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ఓ హోటల్‌లో పట్టభద్రులను కలిసి మద్దతు తెలుపాలని కోరారు. కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

సారంగాపూర్, అక్టోబర్18: ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని జిల్లా వైద్యాధికారి సమీయొద్దీన్ వైద్యాధికారులను ఆదేశించారు. మండలంలోని నాగునూర్, రేచపల్లి, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో గల సబ్ సెంటర్లను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, దవాఖానకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఇక్కడ సీహెచ్‌వో కుద్దూస్, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఉద్యోగులకు సత్కారం

జగిత్యాల రూరల్, అక్టోబర్ 18: జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో చలిగల్ సబ్ స్టేషన్ పరిధిలో లైన్‌మెన్‌గా పని చేసి బదిలీపై వెళ్తున్న సదయ్యను శుక్రవారం మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. అలాగే, కొత్తగా వచ్చిన తిరుపతిని కూడా సన్మానించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మైపాల్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు గంగారం, భూమారెడ్డి, గ్రామ ప్రత్యేకాధికారి నరేశ్ రెడ్డి, కార్యదర్శి రాజు రెడ్డి, అసిస్టెంట్ జేఎల్ఎం శ్రీనివాస్, నాయకులు మల్లారెడ్డి, గణేశ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి అభినందన

జగిత్యాల, అక్టోబర్ 18: జిల్లా కేంద్రంలోని పదో వార్డు (లింగంపేట)కు చెందిన నక్క రాజేశ్ ఇటీవల స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలువగా, శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తురగ రాజిరెడ్డి, కుమ్మరి సంఘం సభ్యుడు శ్రీనివాస్, కిషన్, లక్ష్మీరాజం, దేవేందర్, జంగ గంగాధర్, నర్సయ్య, కౌన్సిలర్ నారాయణరెడ్డి, బోనగిరి నారాయణ, రాజ్ కుమార్, రంగు మహేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్

జగిత్యాల, అక్టోబర్ 18: జిల్లా పోక్సో కోర్టులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమైన చీటి రామకృష్ణారావు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ సభ్యులు శ్రీపాల్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు ఉన్నారు.

ఆర్జేడికి ఫిర్యాదు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 18: జిల్లాలోని ఇద్దరు ఎంఈవోలు, డీసీఈబీ సెక్రటరీ, జిల్లా సైన్స్ అధికారుల ప్రవర్తన ఆక్షేపనీయంగా ఉందని వరంగల్ పాఠశాల ఆర్జేడీ సత్యనారాయణరెడ్డికి జిల్లా యూఎస్పీసీ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఇక్కడ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్‌సుందర్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్నం రాంరెడ్డి, బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దూమాల శంకర్‌బాబు, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 18: పట్టణంలోని 20వ వార్డులో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని 8, 9, 10, 20వ వార్డు ప్రజలు కోరారు. ఈమేరకు శుక్రవారం మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్, ప్రసాద్, శేఖర్, కృష్ణబాబు, తేజ, నరేశ్, కళ్యాణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ నుంచి పారిపోయి వచ్చిన చిన్నారుల గుర్తింపు

మల్యాల, అక్టోబర్ 18: కరీంనగర్ జిల్లా మానకొండూర్‌లోని హాస్టల్ నుంచి పారిపోయి వచ్చిన ఇద్దరు చిన్నారులను కొండగట్టు దిగువన పట్టుకున్నట్లు మల్యాల ఏఎస్ఐ రమణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూర్ మండలం శ్రీనివాస్‌నగర్‌కు చెందిన మద్దంకుల శ్రీనివాస్, చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన ఆకుల నితీశ్ మానకొండూర్ జడ్పీ హైస్కూల్‌లో ఆరో తరగతి చదువుతూ, సమీపంలోని బీసీ హాస్టల్‌లో ఉంటున్నారు. శుక్రవారం హాస్టల్ నుంచి ఇద్దరు చిన్నారులు బయటకు వచ్చారు. అప్రమత్తమైన హాస్టల్ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, చుట్టు పక్కల పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించారు. జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై గల కొండగట్టు దిగువన చిన్నారులు బస్సు దిగారన్నారు, ఓ బొమ్మల వ్యాపారికి చిన్నారులు అనుమానాస్పదంగా కనిపించడంతో వివరాల కోసం ఆరా తీయగా, సదరు దుకాణ యజమాని చేతిపై కొరికి పరుగెత్తేందుకు యత్నించారు. ఈ విషయం మల్యాల సీఐ నీలం రవికి చేరవేయడంతో స్థానిక కొండగట్టు జౌట్‌పోస్ట్ సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే ఏఎస్ఐ రమణారెడ్డి నేతృత్వంలో పోలీసులు కొండగట్టు దిగువకు వచ్చి చిన్నారులను పట్టుకుని, వారికి భోజనం పెట్టి హాస్టల్ అధికారులకు అప్పగించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మల్లాపూర్/మారుతీనగర్, అక్టోబర్ 18: మల్లాపూర్ మండలం ముత్యంపేట, మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపేటలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమాల్లో పశువైద్యాధికారులు అశోక్, మనీష పటేల్, సిబ్బంది రమణయ్య, ఖాజా, చిరంజన్, మోహన్, రవీందర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

సారంగాపూర్, అక్టోబర్ 18: మండలంలోని రంగపేట, ఒడ్డెరకాలనీ గ్రామాలకు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రంగపేటలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, అక్టోబర్ 18: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామి వారలను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడి మృతి

పెగడపల్లి, అక్టోబర్ 18: పెగడపల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎట్టెం మల్లయ్య (67) ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. రేచీకటి సమస్యతో బాధపడుతున్న మల్లయ్య గురువారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడని, రాత్రి సమయంలో కళ్లు కనిపించక బావిలో పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మల్లయ్య భార్య లచ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

పెగడపల్లి, అక్టోబర్ 18: పెగడపల్లి మండలం మ్యాకవెంకయ్యపల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రామడుగు మండలం గోపాల్‌రావుపేటకు చెందిన అలువాల రమ్యకృష్ణ తీవ్రంగా గాయపడగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. రమ్యకృష్ణ భర్త విష్ణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు. కాగా, రమ్యకృష్ణ మృతికి మండల కేంద్రానికి చెందిన వర్తక సంఘం సభ్యులు సంతాపం తెలిపారు.

మండల పశువైద్యాధికారిగా హేమలత

పెగడపల్లి, అక్టోబర్ 18: మండల పశువైద్యాధికారిగా లింగాల హేమలత నియమితులయ్యారు. రెండు, మూడు రోజుల్లో విధుల్లో చేరనున్నారు.

కుట్టుమిషన్లు, పండ్ల మొక్కల పంపిణీ

మల్యాల, అక్టోబర్ 18: తాటిపల్లి గ్రామంలో కరీంనగర్‌కు చెందిన ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు కుట్టుమిషన్లు, 50 మంది మహిళలకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ సీఈవో సిద్ధాంత్ లోహియా, ఆయిల్ పామ్ సాగు సలహాదారు రంగనాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ ప్రీతా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, హెఈవో అనిల్, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సిస్టర్ దివ్య, సిస్టర్ వెలాంగిని, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఐకేపీ సీసీ ప్రభాకర్, సీఏ రజినీ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయ ఉద్యోగులకు వైద్యపరీక్షలు

మల్యాల, అక్టోబర్ 18: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో పని చేస్తున్న ఉద్యోగులు, అర్చకులకు కరీంనగర్‌కు చెందిన ఫార్చున్ మెడికేర్ హాస్పిటల్ యాజమాన్యం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 120 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈవో అంజయ్య, వైద్యులు అబ్దుల్ రహమాన్, అర్షియా, అయేషా, క్యాంపు ఇన్‌చార్జి గజవెల్లి గణేశ్, ఆర్ఎస్పీ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీట్‌లో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 18: జగిత్యాల మార్కెట్‌లో శుక్రవారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 1500, గరిష్ఠ ధర రూ. 2411 పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఎంటీయూ 1010 వరి ధాన్యం రూ. 1841-1910 పలికినట్లు వివరించారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

రాయికల్, అక్టోబర్ 18: ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ భూములను శుక్రవారం ఆయన ఆర్డీవో మధుసూదన్‌తో కలిసి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ ఎండీ ఖయ్యూం ఉన్నారు.

ఒకరిపై కత్తితో దాడి

కోరుట్ల, అక్టోబర్ 18: పట్టణంలోని అల్లమయ్య గుట్టకాలనీకి చెందిన రవిపై అదే కాలనీకి చెందిన కిష్టయ్య కత్తితో దాడి చేయగా, గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన కిష్టయ్య వద్ద డబ్బులు తీసుకున్న వ్యక్తి సతాయించడంతో మధ్యవర్తిగా ఉన్న రవిని డబ్బులు అడిగాడు. ఈక్రమంలో శుక్రవారం ఇద్దరి మధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన కిష్టయ్య రవిపై కత్తితో దాడి చేయగా, గాయాలయ్యాయి.

చిన్నారి మృతిపై వైద్యాధికారుల విచారణ

కోరుట్ల, అక్టోబర్ 18: కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఇటీవల హితాన్సి (10 నెలలు) అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఆకుల శ్రీనివాస్ శుక్రవారం విచారణ చేపట్టారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి చిన్నారి మృతికి గల కారణాలు, ఏఏ దవాఖానల్లో చికిత్స చేయించారనే విషయంపై ఆరా తీశారు. ఇక్కడ జిల్లా సర్వైవ్‌లెన్స్ అధికారి అతుల్, కథలాపూర్ వైద్యాధికారి సింధూజ, సూపర్ వైజర్ శ్రీధర్, ఏఎన్ఎంలు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

సారంగాపూర్, అక్టోబర్ 18: ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఆర్టీయూ (టీఎస్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన ప్రసాద్ కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఓటు నమోదు కోసం ఫాం-19 ఉపాధ్యాయులకు అందజేశారు. సంఘం సభ్యులు తోట రాజేశ్, మానేరు శంకరయ్య, సంగ శ్రీధర్, రాజనర్సయ్య, ఉమేశ్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప